ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 191 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 18 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

### గోదావరి-కావేరి అనుసంధానం పేరిట

# తెలంగాణపై భారీ కుట్ర

**ఈ ప్రాజెక్టును పోలవరం నుంచి చేపట్టాలని ఎన్‌డబ్ల్యూడీఏకి ఏపీ సీఎం లేఖ**

**అడ్డుకోవాల్సిన తెలంగాణ సీఎం మౌనం దాల్చారు: హరీశ్‌రావు**




**హైదరాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)**

గోదావరి-కావేరి నదుల అనుసంధానం పేరిట తెలంగాణపై భారీ కుట్ర జరుగుతోందని భారాస శాసనసభాపక్ష ఉపనేత టి.హరీశ్‌రావు ఆరోపించారు. ఈ రెండు నదుల అనుసంధానాన్ని పోలవరం నుంచి చేపట్టాలని కోరుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్టోబరు 7న లేఖ రాశారని, దాన్ని పరిగణనలోకి తీసుకొని నవంబరు 3న దిల్లీలో జాతీయ నీటి అభివృద్ధి సంస్థ(ఎన్‌డబ్ల్యూడీఏ) సమావేశానికి ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. గోదావరి-కావేరి లింక్‌ను సమావేశ ఎజెండాలో చేర్చుతూ అన్ని రాష్ట్రాలకు సమాచారాన్ని కూడా పంపిందన్నారు. తెలంగాణ నీటి హక్కులపై ఇంత పెద్ద కుట్ర జరుగుతుంటే అడ్డుకోవాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.

“గోదావరి జలాలను అక్రమంగా తరలించేందుకు ఏపీ సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తున్నారు. భారాస అధికారంలో ఉన్నన్ని రోజులూ వాటిని అడ్డుకున్నాం. గోదావరిలో 200 టీఎంసీలు తీసుకుపోయేందుకు తొలుత పోలవరం-బనకచర్లను తెరమీదికి తీసుకొచ్చారు. దాన్ని అడ్డుకుంటే నల్లమలసాగర్‌గా పేరు మార్చారు. ఇప్పుడు కేంద్రాన్ని ఒప్పించి గోదావరి-కావేరి నదుల అనుసంధానం పేరిట బనకచర్లకు మార్గం సుగమం చేసుకునేందుకు సిద్ధమయ్యారు. నేరుగా పోలవరం నుంచి బొల్లపల్లి, నాగార్జునసాగర్, సోమశిల ద్వారా కావేరికి నీళ్లు తరలించే ప్లాన్ చేశారు. గోదావరి-కావేరి అనుసంధానానికి మేము వ్యతిరేకం కాదు. తెలంగాణ హక్కులకు భంగం కలిగించే ప్రయత్నాలపైనే మా అభ్యంతరం. సమ్మక్కసాగర్ నుంచి నాగార్జునసాగర్ మీదుగా తీసుకెళ్తే తెలంగాణ ప్రాంతానికి నీళ్లు వస్తాయి. ఇచ్చంపల్లి నుంచి నాగార్జునసాగర్ మీదుగా నదుల అనుసంధానం జరపడానికి కేంద్రం గతంలోనే ఒప్పుకొంది. సరిహద్దు రాష్ట్రాలు కూడా అంగీకరించాయి.

ఈ నదుల అనుసంధానం చేయాలనుకుంటే ముందుగా తెలంగాణకు రావాల్సిన నీటి వాటా 968 టీఎంసీలకు అనుమతివ్వాలి. తీసుకుపోయే నీళ్లలోనూ 50% ఇవ్వాలి. కానీ, ఏపీ ప్రభుత్వం ఇచ్చంపల్లి నుంచి కాకుండా పోలవరానికి మార్చాలంటోంది. ఇచ్చంపల్లి నుంచి నాగార్జునసాగర్ మీదుగా వెళ్తే తెలంగాణలో 2,38,236 ఎకరాలకు నీళ్లు పారతాయి. కొత్త ప్రతిపాదనతో తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఏపీ సీఎం లేఖ రాసి పది రోజులవుతున్నా తెలంగాణ సీఎం ఎందుకు మౌనం వహిస్తున్నారు? రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కూడా ఎందుకు దీనిపై స్పందించడంలేదు? తెలంగాణ నీటి వనరులకు నష్టం వాటిల్లితే కేసీఆర్ నాయకత్వంలో మరో జలపోరాటానికి శ్రీకారం చుడతాం” అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**పోలీసు పోస్టుల సంఖ్య 25 వేలకు పెంచాలి**

పోలీసు ఉద్యోగ నోటిఫికేషన్లో పోస్టుల సంఖ్యను 25 వేలకు పెంచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పలువురు పోలీసు ఉద్యోగ అభ్యర్థులు, నిరుద్యోగ యువత శనివారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. “రాష్ట్రంలో 25 వేల పోలీసు ఉద్యోగాలు ఖాళీగా ఉంటే కేవలం 7 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగ యువతను వంచించడమే. తాజా కానిస్టేబుల్ నోటిఫికేషన్లో హైదరాబాద్, సైబరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల అభ్యర్థులకు సివిల్, ఏఆర్ కానిస్టేబుల్ పోస్టులు ఒక్కటి కూడా కేటాయించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆకాంక్షలకు అనుగుణంగా పోలీసు పోస్టుల సంఖ్యను పెంచాలి” అని హరీశ్‌రావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



### విద్యుత్తు, నీటిని అత్యంత పొదుపుగా

# వినియోగించుకోవాలి

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారిన నేపథ్యంలో, ప్రజలు విద్యుత్తు, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవా ల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ‘బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్’ ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ సుమారు 20 వేల మెగావాట్లకు చేరుకుందని, పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని వివరించారు. గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రత అధికంగా ఉండేదని, అయితే ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని ఆయన పేర్కొన్నారు. “ఒకప్పుడు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించేవాళ్లం, కానీ నేడు ఎండల తీవ్రత నుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది” అని వ్యాఖ్యానించారు. వాతావరణంలో సంభవిస్తున్న ఈ అనూహ్య మార్పులే విద్యుత్, నీటి కొరతకు దారితీస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ సహజ వనరుల విలువను గుర్తించి, వాటిని పొదుపుగా వినియోగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

### హద్దులు దాటిన పోలీసులపై

# రాహుల్ ధ్వజం

**నిరసన కారులపై... పోలీసుల లైంగిక వేధింపులు**

**దుస్తులు లాగడం, శరీరంలోని సున్నిత భాగాలపై దాడులు చేయడం దారుణం**

**రాజస్థాన్ కేరళలో జీరో ఎఫ్ ఐ ఆర్ లు నమోదు**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)**

దిల్లీ పోలీసుల తీరుపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజాస్వామ్యం కోసం గళం విప్పుతున్న విద్యార్థులపై అలాగే మహిళా నిరసనకారులపై పోలీసులు దాడులు చేయడం, లైంగిక వేధింపులకు పాల్పడటం- ప్రజల గొంతుల్ని అణచి వేయడానికి జరుగుతున్న కుట్రలో భాగమని ఆయన విమర్శించారు. ప్రశ్నలు అడిగేందుకు ఎవరూ ధైర్యం చేయకుండా భయపెట్టడమే ఈ చర్యల వెనుక ఉద్దేశమని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

“విద్యార్థులు, మహిళలపై పోలీసులు వ్యవహరించిన తీరు అన్ని హద్దులు దాటింది. లైంగిక వేధింపులు, దుస్తులు లాగడం, శరీరంలోని సున్నిత భాగాలపై దాడులు చేయడం వంటి ఘటనలకు పోలీసులు పాల్పడ్డారు. ప్రజాస్వామ్యం కోసం ప్రశ్నిస్తున్న వారిని తీవ్రంగా భయపెట్టి, అవమానించి, భవిష్యత్తులో తమకు వ్యతిరేకంగా మళ్లీ గొంతు విప్పకుండా చేయాలనే ప్రయత్నం జరుగుతోంది. ప్రజాస్వామ్యం కోసం గొంతు విప్పుతున్న మహిళలు, విద్యార్థినులపై దిల్లీ పోలీసుల వైఖరి సిగ్గుచేటు. ప్రజల్ని తీవ్రంగా భయపెట్టి, అవమానించి ఇక మీదట ఎవరూ ప్రశ్నలు అడగకుండా చేయాలనే కుట్రలో భాగమే ఇది”

-- రాహుల్ గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత

**మోదీ, అమిత్ షా పై విమర్శలు**

ఈ క్రమంలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను లక్ష్యంగా చేసుకొని కూడా ..మిగతా 2లో



### తెలంగాణలో 315 మండలాల్లో

# కరవు

**కేంద్రం తక్షణం సాయం చేయాలని కోరిన మంత్రి తుమ్మల**

**రాష్ట్రవ్యాప్తంగా 23 శాతం వర్షపాత లోటు, 13 లక్షల ఎకరాల్లో తగ్గిన సాగు**

**పంట నష్టపోయిన రైతులకు రూ.1,986 కోట్ల సహాయ ప్యాకేజీ ప్రతిపాదన**

**ప్రమాదకరంగా పడిపోయిన జలాశయాల నీటిమట్టాలు**

2లో..

# రద్దీకి తగ్గట్టు బస్సులు

**జిల్లాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలి: మంత్రి పొన్నం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)**



రాష్ట్రంలో రహదారి భద్రతను మెరుగుపరచడంతోపాటు, ప్రమాదాల నివారణ లక్ష్యంగా పనిచేయడం ప్రభుత్వ సంకల్పమని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ లక్ష్యం కోసం సమగ్ర మార్గదర్శకాల్ని అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా అన్ని జిల్లాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు తాజాగా రూపొందించిన మార్గదర్శకాల్ని శనివారం ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు. ‘రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలి. ప్రతి నెలా సమావేశాలు నిర్వహించాలి. కమిటీ సమన్వయకర్తలను నియమించి రోడ్డు భద్రత ప్రణాళికలను సమర్పించాలి. పోలీసు, వైద్యారోగ్య, రోడ్లు-భవనాలు, విద్యాశాఖలతోపాటు జీహెచ్ఎంసీ అధికారులు రోడ్డు భద్రతకు నోడల్ అధికారులను నియమించాలి. ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు చేపట్టిన చర్యలపై సంబంధిత శాఖలు ప్రతి మూడు నెలలకు ఒకసారి ..మిగతా 2లో

### కోల్‌కతాలో దుర్గామాత మండపం వద్ద తొక్కిసలాట

# 17 మంది మృతి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)**

కోల్‌కతాలో దుర్గామాత మండపం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో 17 మందికి పైగా చనిపోగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. కోల్‌కతాలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. దుర్గాదేవి మండపం వద్ద తొక్కిసలాట జరిగి 17 మంది మరణించగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. ఉత్తర కోల్‌కతాలోని చోర్‌బగన్ ప్రాంతంలో అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు



# హద్దులు దాటిన పోలీసులపై రాహుల్ ధ్వజం

**మొదటి పేజీ తరువాయి...**

రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం తమ చేతుల్లో నుంచి చేజారిపోయే రోజు వస్తే, తమ ఇష్టానుసారంగా వ్యవహరించే అవకాశం ఇక ఉండదని, ఆ రోజు ముగుస్తుందని వారికి తెలుసని అన్నారు. ఆ భయమే పోలీసుల ద్వారా దేశంలోని యువత, మహిళలపై హింస రూపంలో బయటపడుతోందని ఆరోపించారు.



**బాధిత మహిళలతో మాట్లాడిన రాహుల్ గాంధీ**

తన పోస్టుతో పాటు రాహుల్ గాంధీ సుమారు 10 నిమిషాల వీడియోను కూడా ఎక్స్‌లో పంచుకున్నారు. ఇటీవల జరిగిన నిరసనల్లో పోలీసులు తమపై అమానుషంగా వ్యవహరించారని ఆరోపించిన కొందరు మహిళలతో ఆయన మాట్లాడిన దృశ్యాలు సదరు వీడియోలో ఉన్నాయి. యువతులు తమకు ఎదురైన చేదు అనుభవాలను వివరించారు. పోలీసులు తమ శరీరంలోని సున్నిత భాగాలను లక్ష్యంగా చేసుకున్నారని, పై అధికారులు కింది స్థాయి సిబ్బందిని లైంగికంగా వేధించేలా ప్రోత్సహించారని కూడా మహిళలు వీడియోలో వివరించారు. తమపై వేధింపులకు పాల్పడిన పోలీసు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మహిళలు రాహుల్ గాంధీని కోరారు. దీనిపై స్పందించిన ఆయన, సంబంధిత పోలీసులపై కేసులు నమోదు చేయడానికి వీలుగా మరిన్ని ఆధారాలు అందించాలని సూచించారు. ఫొటోలు, వీడియోలు వంటి ఆధారాలను సేకరించి ఇవ్వాలని కోరినట్లు సమాచారం. ఈ ఆధారాలను బట్టి కేసులు నమోదు చేసే ప్రక్రియలో ముందుకు వెళ్లొచ్చని ఆయన పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియను (ప్రత్యేక సమగ్ర సవరణ) నిరసిస్తూ దీనికి వ్యతిరేకంగా కొద్ది రోజులుగా ఢిల్లీ సహా పలు ప్రాంతాల్లో నిరసనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే విద్యార్థులు ఇటీవల నిరసనలు చేపట్టిన సమయంలో ఢిల్లీ పోలీసులు అమానుషంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై రాహుల్ గాంధీ స్పందించారు. బాధిత విద్యార్థులపై జరిగిన దాడులపై కేసు నమోదు చేసేందుకు ఢిల్లీ పోలీసులు నిరాకరిస్తున్నారని వ్యాఖ్యానించిన ఆయన, బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఢిల్లీ పోలీసు దాడుల్లో గాయపడ్డ కేరళ, రాజస్థాన్‌కు చెందిన పలువురు ఎన్ ఎస్ యు ఐ సభ్యులు, విద్యార్థి సంఘాల నేతలతో రాహుల్ సమావేశం అయ్యారు. విద్యార్థులు వారికి ఎదురైన అనుభవాల్ని రాహుల్‌కు వివరించారు. ఫిర్యాదుల్ని స్వీకరించడానికి ఢిల్లీ పోలీసులు తిరస్కరించడంతో రాహుల్ మరో ప్రత్యామ్నాయం ఎంచుకున్నారు. కేరళ, రాజస్థాన్‌లో ఢిల్లీ పోలీసులపై జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించారు. ఢిల్లీ పోలీసుల దౌర్జన్యాన్ని ఊరికే వదిలేయబోమని, ప్రధాని నుంచి కానిస్టేబుల్ వరకు ఎవరైనా చట్టపరంగా చర్యలు ఎదుర్కోక తప్పదని స్పష్టం చేశారు.



## నవజీవన్ నగర్‌లో ఘనంగా
# ఉచిత మెడికల్ క్యాంపు

**ఆరోగ్యమే నిజమైన వరం: బండి రమేష్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్‌లో పాస్టర్ క్రిస్టఫర్, సులోచన ఆధ్వర్యంలో "హెల్త్ ఈజ్ ఏ బ్లెస్సింగ్" అనే నినాదంతో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజన్న తో పాటు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యమే సమాజానికి నిజమైన సంపద అని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. నేటి బిజీ జీవితంలో అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు వైద్య పరీక్షలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మెడికల్ క్యాంపులను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ద్వారా ఎంతోమందికి ప్రయోజనం చేకూరుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ మెడికల్ క్యాంపు నిర్వహించిన పాస్టర్ క్రిస్టఫర్, సులోచనను బండి రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, మధు మోహన్, జిల్లా శివ, జావిద్, రేణుక, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# రద్దీకి తగ్గట్టు బస్సులు

**మొదటి పేజీ తరువాయి...**

నివేదికలు సమర్పించాలి. రాష్ట్రస్థాయిలో సమన్వయంలో భాగంగా రాష్ట్ర రోడ్డు భద్రత మండలి పర్యవేక్షణలో అదనపు డీజీపీ(రోడ్డు భద్రత), సిబ్బంది పనిచేయనున్నారు. వివిధ శాఖల మధ్య సమన్వయం పెంచి, రోడ్డు భద్రత చర్యలను సమర్థంగా అమలు చేయడం దీని లక్ష్యం' అని పేర్కొన్నారు.

దసరా పండుగకు ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారుల్ని ఆదేశించారు. ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, రీజినల్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పండుగ ముగిశాక సొంతూళ్ల నుంచి హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు తిరుగు ప్రయాణమయ్యే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆ సమయంలో ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి రాకుండా రద్దీ మేరకు బస్సుల్ని నడపాలని ఆదేశించారు. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో మూడ్రోజుల పాటు ఆర్టీసీ ఎండీ నుంచి కిందిస్థాయి అధికారుల వరకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సేవలను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.



## విజయవాడ హైవేపై కిలోమీటర్ల కొద్దీ
# ట్రాఫిక్ జామ్

**దసరా పండుగ నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీ రద్దీ**

**యాదాద్రి జిల్లా పంతంగి టోల్‌ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు**

**చౌటుప్పల్‌లో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కూడా ట్రాఫిక్‌కు అదనపు అడ్డంకి**

**రద్దీని తగ్గించేందుకు వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లింపు**

**హైదరాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)**

దసరా పండుగ పురస్కరించుకుని హైదరాబాద్ నగరవాసులు భారీ సంఖ్యలో సొంతూళ్లకు పయనమవడంతో జాతీయ రహదారులపై వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయ నుంచి వాహనాలు పోటెత్తాయి. ఫలితంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్ప మండలంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి.

పండుగ సెలవుల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం నుంచే ప్రయాణాలు ప్రారంభ కాగా, శనివారం ఉదయానికి రద్దీ మరింత తీవ్రమైంది. విజయవాడ వైపు వెళ్లే వాహనాల టోల్‌ప్లాజా పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. సాధారణ రోజుల్లో కొద్ది నిమిషాల్లో దాటాల్సిన టోల్‌గేట్‌ను దాటేందుకు గంటల సమయం పడుతోందని ప్రయాణికులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

మరోవైపు, ఇదే మార్గంలోని చౌటుప్పల్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పను కొనసాగుతుండటం ట్రాఫిక్‌కు అదనపు ఆటంకంగా మారింది. నిర్మాణ పనుల కారణం వాహనాలన్నీ సర్వీస్ రోడ్డు మీదుగా నెమ్మదిగా వెళ్లాల్సి రావడంతో, ఇది వాహనా నిలిచిపోవడానికి మరో ప్రధాన కారణంగా నిలుస్తోంది.

పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు రంగంలోకి దిగి, టోల్‌ప్లాజా వద్ద రద్దీ తగ్గించేందుకు అదనపు సిబ్బందిని మోహరించారు. ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేసే క్రమం కొన్ని వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల వైపు మళ్లిస్తున్నారు. అయినప్పటికీ, వాహనా తాకిడి అధికంగా ఉండటంతో రాకపోకలు నెమ్మదిగానే సాగుతున్నాయి. పండు ప్రయాణాలు పూర్తయ్యే వరకూ ఈ రద్దీ కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచ వేస్తున్నారు.



## తెలంగాణలో తీవ్ర కరవు,
## 315 మండలాల్లో కరవు ఛాయలు:

**రాష్ట్రంలో 315 మండలాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నట్టు గుర్తింపు**

**కేంద్రం తక్షణమే సాయం చేయాలని కోరిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రాష్ట్రవ్యాప్తంగా 23 శాతం వర్షపాత లోటు, 13 లక్షల ఎకరాల్లో తగ్గిన సాగు**

**పంట నష్టపోయిన రైతులకు రూ.1,986 కోట్ల సహాయ ప్యాకేజీ ప్రతిపాదన**

**ప్రమాదకరంగా పడిపోయిన జలాశయాల నీటిమట్టాలు**

**హైదరాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో కరవు పరిస్థితులు తీవ్ర రూపం దాల్చాయి. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం గణనీయంగా తగ్గడంతో 315 మండలాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని తక్షణమే ఆదుకోవాలని, సూక్ష్మ సేద్యం (మైక్రో ఇరిగేషన్), మధ్యంతర పంట విత్తనాల పంపిణీకి అవసరమైన ఆర్థిక సాయం అందించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వ్యవసాయ సంక్షోభాన్ని ఆయన కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. మద్దతు ధరతో మొక్కజొన్న, జొన్న తదితర పంటలను 100 శాతం కొనుగోలు చేయాలని, ధరల మద్దతు పథకం కింద ఉన్న 25 శాతం కొనుగోలు పరిమితిని ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. రసాయన ఎరువుల ధరలు, సబ్సిడీలను హేతుబద్ధీకరించడంతో పాటు, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పనలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

ఇదే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన అనధికారిక క్యాబినెట్ సమావేశంలోనూ సుదీర్ఘంగా చర్చ జరిగింది. రాష్ట్రంలోని 315 మండలాల్లో కరవు పరిస్థితులు ఉన్నాయని, వాటిలో 101 మండలాల్లో తీవ్ర కరవు, 214 మండలాల్లో ఓ మోస్తరు కరవు నెలకొందని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. పంట నష్టపోయిన రైతులకు అండగా నిలిచేందుకు రూ. 1,986.89 కోట్లతో కూడిన సహాయ ప్యాకేజీని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

గణాంకాల ప్రకారం, జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 మధ్య రాష్ట్రంలో సాధారణంగా 740.6 మి.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 615.5 మి.మీ. మాత్రమే నమోదైంది. అక్టోబర్ 15 నాటికి ఈ వర్షపాత లోటు 23 శాతానికి చేరింది. దీని ప్రభావంతో గత ఏడాదితో పోలిస్తే సాగు విస్తీర్ణం 13.22 లక్షల ఎకరాలు తగ్గి, 126.06 లక్షల ఎకరాలకు పరిమితమైంది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 3.58 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

మరోవైపు, రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయి. 466 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి గాను ప్రస్తుతం కేవలం 209.45 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ పరిస్థితుల్లో తాగునీటి అవసరాలకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, సాగునీటి విడుదలను పరిమితం చేయాలని అధికారులు ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. కరవును అధికారికంగా ప్రకటించి, కేంద్రం నుంచి గరిష్ఠంగా సాయం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర నివేదికను సిద్ధం చేస్తోంది.





## బాలాజీ నగర్‌లో ఘనంగా
# దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం**

**కూకట్ పల్లి, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)**

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ సాయిబాబా దేవాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆలయ చైర్మన్ సాధు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవాల్లో ఏడవ రోజు శ్రీ మహాలక్ష్మి మాత అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం దుర్గాదేవి హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తితో మొక్కులు సమర్పించారు. అనంతరం సాధు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరికీ అమ్మవారి కరుణాకటాక్షాలు లభించి, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని కోరుకున్నారు. దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంతో పాటు, ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని వీక్షించిన భక్తులందరికీ అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు.

## కోల్‌కతాలో దుర్గామాత మండపం వద్ద తొక్కిసలాట
# 17 మంది మృతి

**మొదటి పేజీ తరువాయి...**



తరలివచ్చారు. రాత్రి ఏడున్నర గంటల తర్వాత ఒక్కసారిగా వర్షం మొదలు కావటంతో భక్తులందరూ మండపంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో తోపులాట జరిగి చాలా మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను వెంటనే కోల్‌కతా మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. సమాచారం అందుకున్న బంగాల్ సీఎం సువేందు అధికారి, ఆరోగ్య శాఖ మంత్రి శారద్వత్ ముఖర్జీతోపాటు పలువురు ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మరోవైపు ఈ ఘటనపై మాజీ సీఎం మమతాబెనర్జీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా మృతుల కుటుంబాలకు తన సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు.



రాజేంద్రనగర్ శాంతి నగర్ లో అమ్మవారికి పూజలు చేస్తున్న బీజేపీ సీనియర్ నాయకులు వై శ్రీధర్, తదితరులు



దుర్గానగర్ లోని శ్రీ జయదుర్గా దేవీ దేవాలయంలో అమ్మ వారిని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ టి ప్రేమదాస్ గౌడ్ తదితరులు



రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (హరి హర క్షేత్రం) లో శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మ వారి గా దర్శనం ఇచ్చిన అమ్మ వారు











బతుకమ్మ సంబరాలలో తల్లిదండ్రులతో చిన్నారి

# తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ

### మహిళా కమిషన్ సభ్యురాలు ఎ సదాలక్ష్మి

### ఉప్పరపల్లిలో పరంపర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం) :**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్ పల్లి మారుతి ఎంక్లేవ్ కాలనీలో పరంపర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం మారుతి ఎంక్లేవ్ కాలనీ లోని పరంపర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఎ సదాలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు బతుకమ్మ ఆట పాటలతో ఉర్రూతలూగించారు. అనంతరం సదాలక్ష్మి మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ప్రతీక అని అన్నారు. తెలంగాణ ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పరంపర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మేకల వనితారెడ్డి, లలిత, తదితరులు పాల్గొన్నారు.



పరంపర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఎ.సదాలక్ష్మి, పరంపర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మేకల వనితా రెడ్డి లు



మహాలక్ష్మీ అమ్మవారి గా దర్శనమిచ్చిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

## కాటేదాన్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు

**బుద్వేల్, అక్టోబరు 17 (ప్రభాత ఉదయం)**

కాటేదాన్ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సామూహిక. కుంకుమ అర్చన లు నిర్వహించారు. దేవాలయం ప్రెసిడింట్ సోమ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి వీరబొమ్మ సురేష్ గుప్తా, కోశాధికారి కొండా కృష్ణయ్య గుప్తా, వర్కింగ్ ప్రెసిడింట్ అర్థం శ్రీనివాసులు గుప్తా, దేవాలయం మాజీ. ప్రెసిడింట్ అర్థం లక్ష్మయ్య గుప్తా, ఆర్యవైశ్య సంఘము పెద్దలు రంగ ప్రభాకర్ గుప్తా, వీరబొమ్మ లింగయ్య గుప్తా సంగం ప్రెసిడింట్ చెవ్వ రవీందర్ గుప్తా పొదుపు సంఘము ప్రెసిడింట్ సరాబు అనంతం గుప్తాశ్రీ కలకొండ రామ లింగయ్య గుప్తా, కుంచకూరి పుల్లయ్య గుప్తా , సోమ అశోక్ గుప్తా గుడిపల్లి శేఖర్ గుప్తా , పోలిశెట్టి ఉపేందర్ గుప్తా, గంగోల నర్సింహా గుప్తా , నేలాంటి నర్సింహా గుప్తా, మాడిశెట్టి రమేష్, ఓరుగంటి మల్లేష్ గుప్తా, వనమాల సురేష్ గుప్తా , తదితరులు పాల్గొన్నారు.



ఎ చెంచు రామయ్య ను సన్మానిస్తున్న శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతురాజు యాదయ్య, తదితరులు

## ఉద్యాన విశ్వవిద్యాలయం డిప్యూటీ కంప్ట్రోలర్‌గా పదోన్నతి పొందిన ఏ. చెంచు రామయ్య

### అభినందనలు తెలిపిన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతురాజు యాదయ్య, తదితరులు

**బుద్వేల్, అక్టోబరు 17 (ప్రభాత ఉదయం) :**

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం తొలి డిప్యూటీ కంప్ట్రోలర్ గా శుక్రవారం పదోన్నతి పొందిన ఎ. చెంచు రామయ్య ను ఆయన నివాసంలో విశ్వవిద్యాలయ సిబ్బంది శనివారం ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వర్సిటీ నాన్-టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పోతురాజు యాదయ్య మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స లర్ డాక్టర్ దండ రాజి రెడ్డి పదవి చేపట్టిన మొదటి నుంచి సకాలంలో బోధనేతర సిబ్బందికి రావాల్సిన ప్రమోషన్లు, కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తూ, ప్రోత్సాహం ఇస్తున్నారని, సమస్యలకు వెంటనే స్పందిస్తున్నారని అన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ డా. ఎ. భగవాన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాన్ టీచింగ్ ఉద్యోగులు, తెలంగాణ అభివృద్ధికి, అలాగే తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం అభివృద్ధికి, రైతుల సేవలకు ఈ ప్రోత్సాహకాలు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని పోతురాజు అన్నారు. విశ్వవిద్యాలయ వివిధ సంస్థలలో సూపరింటెండెంట్లుగా పని చేస్తున్న వెంకటస్వామి, ముఖేష్ , శ్రావణ్ మరియు జూనియర్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న పేరిరెడ్డి, చంటి, హరికృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పాల పిట్టను బంధించడం, ప్రదర్శించడం చట్టరీత్యా నేరం

### శంషాబాద్ అటవీ శాఖ

**రాజేంద్రనగర్, అక్టోబరు 17 (ప్రభాత ఉదయం) :**

ఇండియన్ రోలర్-కొరాసియాస్ బెంగాలెన్సిస్ (పాల పిట్ట) ను పట్టుకోవడం, బంధించడం, హింసించడం, విక్రయించడం లేదా ప్రజలకు ప్రదర్శించడం వంటి చర్యలకు ఎవరూ పాల్పడరాదని శంషాబాద్ అటవీ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది.పాలపిట్ట ప్రకృతిలో జీవవైవిధ్య పరిరక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పండుగ సంప్రదాయాల పేరుతో పక్షులను పట్టుకుని బందించడం లేదా ప్రజలకు ప్రదర్శించడం వల్ల వాటికి గాయాలు కావడంతో పాటు ప్రాణాపాయం కూడా కలగవచ్చు. కాబట్టి ప్రజలందరూ పక్షుల పట్ల దయ, కరుణ చూపుతూ వాటి స్వేచ్ఛను కాపాడాలని అటవీ శాఖ కోరుతోంది.

**చట్టపరమైన నిబంధనలు:**

2 (2) 2, 1972 ( వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ )-యాక్ట్, 1972) 2 5 9 25 వన్యప్రాణుల వేట నిషేధించబడింది. ఈ చట్టంలోని సెక్షన్ 51 ప్రకారం సంబంధిత నిబంధనలను ఉ



ల్లంఘించిన వారిపై శిక్షలు విధించబడతాయి. పాలపిట్టను పట్టుకోవడం, బంధించడం, విక్రయించడం లేదా హాని కలిగించడం వంటి చర్యలకు సంబంధించి, వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం బాధ్యులపై తగిన చర్యలు తీసుకోబడతాయి.

దసరా పండుగ సందర్భంగా, ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు వరకు శంషాబాద్ అటవీ రేంజ్ పరిధిలోని దేవాలయాలు, పండుగ వేడుకలు జరిగే ప్రాంతాలు, స్థానిక మార్కెట్లు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రదేశాలు మరియు ఇతర సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక పెట్రోలింగ్, నిఘా చర్యలు చేపట్టబడతాయి. ఈ కార్యక్రమంలో భాగంగా సంబంధిత పోలీసు శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పాలపిట్టల అక్రమ పట్టివేత, విక్రయం, బంధించడం మరియు ప్రదర్శనను నిరోధించేందుకు చర్యలు తీసుకోబడతాయి.

ఎక్కడైనా పాలపిట్టను అక్రమంగా పట్టుకోవడం, బంధించడం, విక్రయించడం లేదా హాని కలిగించడం గమనించినట్లయితే వెంటనే సంబంధిత అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరడమైనది.

“పాలపిట్టను పట్టుకోవడం కాదు స్వేచ్ఛగా ఎగరనివ్వడమే నిజమైన పక్షి సంరక్షణ.”

ప్రజలందరూ అటవీ శాఖకు సహకరించి, తెలంగాణ రాష్ట్ర పక్షి అయిన పాలపిట్ట సంరక్షణలో భాగస్వాములు కావాలని శంషాబాద్ అటవీ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. ఇతర వివరాలకు 9490523641 సంప్రదించ గలరు.



బుద్వేల్ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం లో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

## శ్రీమహాలక్ష్మి దేవిగా అమ్మవారి దివ్య దర్శనం.. కట్టమైసమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు!

### అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్, అక్టోబరు 17 (ప్రభాత ఉదయం)**

బుద్వేల్ శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శ్రీమహాలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి, యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. శరన్నవరాత్రుల్లో శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం సకల శుభాలకు, ఐశ్వర్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిభావంతో నిర్వహిస్తున్న ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపుతున్నాయని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించేందుకు సిద్ధంగా ఉంటానని అన్నారు.




పోలీసుల అదుపులో యువకుడు

## విధి నిర్వహణలో ఉన్న అధికారులపైకి కారు దూకించిన యువకుడి అరెస్ట్

### జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

### ‘ఆపరేషన్ కవచ్’ సందర్భంగా రాంగ్ రూట్‌లో వాహనం నడిపి హంగామా -- నిందితుడిపై కఠిన కేసులు

**రాజేంద్రనగర్, అక్టోబరు 17 (ప్రభాత ఉదయం) :**

హైదరాబాద్ నగర వ్యాప్తంగా నిర్వహించిన ‘ఆపరేషన్ కవచ్’ తనిఖీలలో భాగంగా అత్తాపూర్ పి.ఎస్ పరిధిలో విధి నిర్వహణలో ఉన్న పోలీసులపైకి నిర్లక్ష్యంగా, ప్రాణాంతకంగా కారు నడిపి భయాందోళనలు సృష్టించిన యువకుడిని అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. వివరాలలోకి వెళితే....మొహదీపట్నం నుండి అత్తాపూర్ వైపునకు “గూస్ట్ ” అని రాసి ఉన్న సుజుకి ఫ్రాంక్స్ కారు (నంబర్: టీజీ 13 ఈ 2212) లో వస్తున్న నిందితుడు మహమ్మద్ ఫహద్ ఉద్దీన్, రోడ్డుపై పోలీసులు వాహనాలు తనిఖీ చేయడం చూసి ఒక్కసారిగా కారును వెనక్కి (రివర్స్) తిప్పాడు. ట్రాఫిక్‌కు ఆపోజిట్ డైరెక్షన్‌లో అతి వేగంగా, ప్రమాదకర రీతిలో వాహనాన్ని నడుపుతూ, రోడ్డుపై వెళ్లే ప్రజలను మరియు విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేశాడు. ఈ క్రమంలో పోలీసు అధికారులను ఢీకొట్టేలా కారును దూకించి, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించాడు. అత్తాపూర్ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, వారి బృందం చాకచక్యంగా వ్యవహరించి సదరు వాహనాన్ని, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన యువకుని పేరు మహమ్మద్ ఫహద్ ఉద్దీన్ (20), తండ్రి: మహమ్మద్ నిజామ్ ఉ ద్దీన్,వృత్తి: విద్యార్థి,నివాసం: సాలార్ జంగ్ కాలనీ, తోలిచౌకి, అని గుర్తించారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించింది.

**తల్లిదండ్రులకు, వాహనదారులకు అత్తాపూర్ పోలీసుల హెచ్చరిక**

తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉ ండాలి. సరదా కోసమో, స్టంట్ వ్యామోహంతోనో రోడ్లపై అతివేగంగా, ప్రమాదకరంగా వాహనాలు నడుపుతూ ఇతరుల ప్రాణాలతో పాటు తమ జీవితాలను నాశనం చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే.వాహనాల నెంబర్ ప్లేట్లపై ఏవైనా అక్షరాలు, ఫ్యాన్సీ పేర్లు (ఉదాహరణకు ‘ గూస్ట్’ వంటివి) రాయడం లేదా నంబర్ ప్లేట్ సరిగా లేకపోవడం చట్టరీత్యా నేరం. ఇటువంటి వాహనాలపై మోసపూరిత కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పోలీసు తనిఖీల నుంచి తప్పించుకునేందుకు రాంగ్ రూట్‌లో వెళ్లడం, అతి వేగం ప్రదర్శించడం, విధి నిర్వహణలో ఉన్న అధికారులపైకి వాహనాలు దూకించడం వంటి తీవ్ర నేరాలకు పాల్పడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నాము.

## పోలీస్ యూనిఫామ్‌లో డ్యాన్స్ చేస్తే కఠిన చర్యలు

### డీజీపీ సీవీ ఆనంద్ వార్నింగ్

**హైదరాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో పోలీస్ సిబ్బంది యూనిఫామ్‌లో డ్యాన్సులు చేయడంపై రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇకపై యూనిఫామ్ ధరించి వినోద కార్యక్రమాల్లో పాల్గొన్నా, డ్యాన్సులు చేసినా కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఆయన శుక్రవారం హెచ్చరించారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని పోలీస్ యూనిట్ల అధిపతులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు.

ఇటీవల కాలంలో పలువురు పోలీసు సిబ్బంది, అధికారులు పండుగలు, ప్రైవేట్ కార్యక్రమాల్లో యూనిఫామ్‌లోనే డ్యాన్సులు చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గణేశ్ నిమజ్జనం, మేడారం జాతర, వీడ్కోలు సమావేశాలు వంటి సందర్భాల్లో జరిగిన ఈ ఘటనలు పోలీసు శాఖ క్రమశిక్షణపై ప్రజా విమర్శలకు దారితీశాయి. ఈ నేపథ్యంలో డీజీపీ తాజా ఆదేశాలు జారీ చేశారు.

# పిజిఆర్ కాలనీలో కన్నుల పండుగగా బతుకమ్మ' సంబరాలు..!

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

## పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్





**కూకట్ పల్లి, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజక వర్గం ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్ లో వేపకాయల బతుకమ్మ' వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాలకు మహిళలు, ఆడపడుచులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ వేడుకలకు మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఇందిరమ్మ చీరలు ధరించి ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు. ఎల్లమ్మబద్ద పరిసరాల నుంచి మహిళలు, ఆడపడుచులు తీరొక్క పువ్వులతో అద్భుతంగా అలంకరించిన బతుకమ్మలను ఇళ్ల నుంచి డప్పు చప్పుళ్ల మధ్య బిజార్ నగర్ ప్రాంగణానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. బతుకమ్మలను మధ్యలో ఉంచి, వృత్తాకారంలో తిరుగుతూ... 'చిత్తూ చిత్తూల బొమ్మ.. శివుడీ ముద్దుల గుమ్మా', 'మా తల్లీ బతుకమ్మ...' అంటూ శ్రావ్యంగా పాటలు పాడుతూ, ఉత్సాహంగా ఆడిపాడిన తీరు అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ఈ బతుకమ్మ ఆటపాటలు తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను సజీవంగా ఆవిష్కరించాయి. ఈ బక్కమ్మ వేడుకలకు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డీసీసీ చైర్మన్ పారిజాతం, ఫిషర్ మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అద్దం పడుతుందని, ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులకు ఇది ఎంతో ప్రత్యేకమైనది" అన్నారు. నేటి సంబరాలు మన సంస్కృతిని, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నాయని, బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవితంలో ఒక అవిభాజ్య భాగం అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా, శాంతియుతంగా సాగేలా పర్యవేక్షించిన జగద్గిరిగుట్ట పోలీసులకు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించిన పట్వారి శశిధర్ ను ప్రత్యేకంగా అభినందించారు.



## దుర్గామాతను దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు

**కూకట్ పల్లి, అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ పరిధిలోని దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూసాపేట్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపాలనుబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంగళరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతుండగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజ్ గిరి, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం)**

ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న నేరెడ్ మెట్ డివిజన్ బ్యాంక్ కాలనీ కు చెందిన చిట్టెమ్మ కు మంజూరైన లక్ష 25 వేల గౌతమ్ నగర్ వెంకటాద్రి నగర్ చెందిన కే భాగ్య లక్ష్మీ కు మంజూరైన 2 లక్షల 20 వేల ఎల్ ఓ సి పత్రాలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక పెద్ద ఆదరణగా నిలుస్తుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ పథకం ద్వారా సహాయం అందేలా తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిందం శ్రీనివాస్ రావు, లక్ష్మణ్ యాదవ్, శోభన్ బాబు, శ్రీనివాస్ రెడ్డి, సుమన్ గౌడ్, సుమన్ సింగ్,శోభ తదితరులు పాల్గొన్నారు.



## ఈస్ట్ ఆనంద్ బాగ్‌లో 'బిర్యానీ నేషన్ రెస్టారెంట్'

### ప్రారంభించిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజ్‌గిరి, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం)**

మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'బిర్యానీ నేషన్ రెస్టారెంట్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెస్టారెంట్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతనంగా ప్రారంభించిన వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. స్థానికంగా నాణ్యమైన ఆహార సేవలు అందిస్తూ, ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నిరుగొండ జగదీష్ గౌడ్, మంజుల గౌడ్, సంఘ సేవకులు మండల రాధాకృష్ణ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు జి.కె. హనుమంత్ రావు, చిన్న యాదవ్, అభిషేక్ గౌడ్, అరవింద్ గౌడ్, ఉపేందర్, శ్రీనివాస్, వెంకటేష్, బాబు రావు, బంటి, రాజేష్, మురళి నాయుడు, సుబ్బా రెడ్డి, లక్ష్మణ్, శ్రీకాంత్ యాదవ్, రామకృష్ణ, రాజు తదితరులతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



## అమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

### శ్రీమహాలక్ష్మిదేవిగా అమ్మవారి దివ్య దర్శనం..

### కట్టమైసమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు.!

### అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్,అక్టోబర్17(ప్రభాత ఉదయం)**

శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శ్రీమహాలక్ష్మిదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి,యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... శరన్నవరాత్రుల్లో శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం సకల శుభాలకు,ఐశ్వర్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిభావంతో నిర్వహిస్తున్న ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపుతున్నాయని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించేందుకు సిద్ధంగా ఉంటానని అన్నారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి,సదాల వెంకటరెడ్డి,ఎర్రోళ్ల యాదయ్య, శివముదిరాజ్, దేవాలయం కమిటీ సభ్యులు కోరిని శ్యాం,రామకృష్ణ,తదితరులు ఉన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ





పరంపర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఎ.సదాలక్ష్మి, పరంపర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మేకల వనితా రెడ్డి లు





### మహిళా కమిషన్ సభ్యురాలు ఎ సదాలక్ష్మి

### ఉప్పరపల్లిలో పరంపర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్ పల్లి మారుతి ఎంక్లేవ్ కాలనీలో పరంపర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం మారుతి ఎంక్లేవ్ కాలనీ లోని పరంపర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఎ సదాలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు బతుకమ్మ ఆట పాటలతో ఉ ర్రూతలూగించారు. అనంతరం సదాలక్ష్మి మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ప్రతీక అని అన్నారు. తెలంగాణ ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పరంపర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మేకల వనితారెడ్డి, లలిత, అరుంధతి , సంగీత, లక్ష్మి, బాల కామేశ్వరి, హరీష , విజయ, లతా రాణి తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్.టి.యు.టి.ఎస్ రాష్ట్ర సహాయ అధ్యక్షుడిగా కె. రాజశేఖర్ గౌడ్

**రాజేంద్రనగర్,అక్టోబర్ 17 (ప్రభాత ఉదయం)**



ఉపాధ్యాయ ఉద్యమంలో అంకితభావంతో పనిచేస్తున్న కె. రాజశేఖర్ గౌడ్ పి.ఆర్.టి.యు.టి.ఎస్ రాష్ట్ర సహాయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు. గౌడ్ సామాజిక వర్గంతో పాటు ఉపాధ్యాయ సమాజానికి కూడా ఆయన ఎన్నిక కొత్త ఉత్సాహాన్ని,బలాన్ని అందిస్తుందని అభిప్రాయ పడ్డారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో విద్యారంగంలో రాజశేఖర్ గౌడ్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి,నిబద్ధత,నాయకత్వ లక్షణాలు ఈ ఉన్నత బాధ్యతకు కారణమయ్యాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పి.ఆర్.టి.యు.టి.ఎస్ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు,ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగిన ఆయన ప్రస్థానం యువ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొంటూ,నూతన బాధ్యతలో మరిన్ని విజయాలు సాధించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యుత్ హైదరాబాద్ సౌత్, సెంట్రల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా శ్రీ దుర్గాష్టమి వేడుకలు

## సర్కిల్ కార్యాలయాలలో అమ్మవారికి పూజలు చేసిన ఎస్ ఈ లు టి శ్రీనివాస్, ఎస్ రమేష్ లు



విద్యుత్ హైదరాబాద్ సౌత్ సర్కిల్ కార్యాలయంలో శ్రీ దుర్గా మాత పూజలు నిర్వహిస్తున్న ఎస్ ఈ టి శ్రీనివాస్, ఎస్ ఏ ఓ చంద్రుడు




విద్యుత్ హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ కార్యాలయంలో దుర్గామాతకు పూజలు చేస్తున్న ఎస్ ఈ ఎస్ రమేష్



విద్యుత్ హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ కార్యాలయంలో కొలువుదీరిన అమ్మవారు

**హైదరాబాద్, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం)**

విద్యుత్ హైదరాబాద్ సౌత్ సర్కిల్ కార్యాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. శనివారం దుర్గాష్టమి వేడుకల్లో భాగంగా అమ్మవారికి ఎస్ ఈ టి శ్రీనివాస్, ఎస్ ఏ ఓ చంద్రుడు, తో కలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సర్కిల్ డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్)ఎస్ వేణు కుమార్, అకౌంట్ ఆఫీసర్ టి విజయ్ కుమార్, ఏ డి ఈ (కమర్షియల్) వెంకటేశ్వరరావు , అసిస్టెంట్ ఇంజనీర్ (టెక్నికల్) పృథ్వీ రాజ్, ఉద్యోగులు లావణ్య , సిబ్బంది పాల్గొన్నారు.విద్యుత్ సెంట్రల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా శ్రీ దుర్గా మాత పూజలువిద్యుత్ హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ కార్యాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్ రమేష్, ఎస్ ఏ ఓ గోపికృష్ణలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఈ రమేష్ మాట్లాడుతూ... దుర్గామాత ఆశీస్సులతో విద్యుత్ వినియోగదారులు ఆరోగ్యం ఐశ్వర్యాలతో జీవించాలని అమ్మవారిని కోరుకున్నారు.ఈ సర్కిల్ డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్) శ్రీధర్ శెట్టి, అకౌంట్ ఆఫీసర్ శ్రీకాంత్, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ లు శంకర్, సుమలత, ఏ డి ఈ(కమర్షియల్) యశోద, అసిస్టెంట్ ఇంజనీర్ (టెక్నికల్) సంపత్ రెడ్డి, జే ఏ ఓ లు నిరంజన్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



సర్కిల్ కార్యాలయ అధికారులతో ఎస్ ఈ రమేష్, ఎస్ ఏ ఓ గోపికృష్ణ, ఏవో శ్రీకాంత్



బతుకమ్మ ఆడుతున్న సర్కిల్ మహిళ ఉద్యోగులు..

# రాజీవ్ గృహకల్పలో ఘనంగా శ్రీ దుర్గామాత వేడుకలు





## అమ్మవారిని దర్శించుకున్న స్థానిక నాయకులు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప భవన సదాయంలో నెలకొల్పిన శ్రీ దుర్గా మాత పూజలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. శనివారం స్థానిక మహిళ నాయకురాలు బి లలితారెడ్డి, శరణమ్మ, పుష్పమ్మ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ దేవి అవతారంలో కొలువుదీరిన అమ్మవారిని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి ప్రేమ్ గౌడ్, కాటేదాన్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనుంజయ్,అడికే అర్జున్, భాస శ్రీనివాస్, పి సంతోష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్లకు సూచనలు చేస్తున్న రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి సుదర్శన్ రెడ్డి ..



రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ చేస్తున్న సూచనలను తిలకిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదులో అసలు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం):**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.శనివారం ఎస్ఐఆర్,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు, తదితర అంశాలపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి,నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఫారం-6, ఫారం-7, ఫారం-8 లకు సంబంధించిన దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించి,పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న విచారణలను త్వరితగతిన పూర్తి చేసి,అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి,తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఓటర్ల అర్హతలను నిర్ధారించే సమయంలో సంబంధిత పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి,అర్హులైన వారికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు.ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు, అనర్హమైన నమోదు లేదా డూప్లికేట్ వివరాలు లేకుండా సంబంధిత అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారులు తమ పరిధిలోని దరఖాస్తులు,ఓటర్ల వివరాలకు సంబంధించిన రికార్డులను భౌతిక పత్రాల రూపంలో సక్రమంగా నిర్వహించి, భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని సూచించారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరునమోదును భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని సీఈఓసూచించారు.ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గదరఖాస్తులను ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో క్షుణ్ణంగా పరిశీలించి, నకిలీ, తప్పుడు, డూప్లికేట్ దరఖాస్తులు లేకుండా అర్హతలను నిర్ధారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు.



అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్ స్పెక్టర్ సిహెచ్ రాజును సన్మానిస్తున్న కోటా లక్ష్మారెడ్డి

# ప్రజలకు సంపూర్ణ భద్రత కల్పిస్తాం

## అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్ స్పెక్టర్ సిహెచ్ రాజు

**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం)**

అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ నూతనంగా ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ రాజు ను పిగ్లిపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కోట రాధా లక్ష్మారెడ్డి, మాజీ గ్రామ వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ రాజు మాట్లాడుతూ... ప్రజలకు సంపూర్ణ భద్రత కల్పించడానికి స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలతో కలిసి పనిచేస్తామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నూతన ఇన్ స్పెక్టర్ రాజును సన్మానించిన వారిలో గ్రామ మాజీ వార్డు సభ్యులు సయ్యద్ జుల్ఫఖర్ హుస్సేన్ , దుర్గం ఆనంద్ యాదవ్ , జెనిగల ఎర్రయ్య యాదవ్ , బచ్చిగళ్ళ జంగయ్య , వర్ధశీ పోచయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

# శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీశ్రీశ్రీ శక్తి స్వరూపిణి తాయమ్మ!

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం):**




దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 2వ వార్డులో వెలసిన శ్రీశ్రీశ్రీ శక్తి స్వరూపిణి తాయమ్మ దేవాలయంలో ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రుల వేడుకల్లో భాగంగా 7వ రోజు అమ్మవారు విద్యాదేవత అయిన శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, విశేష అలంకరణలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతి దేవి రూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారికి కుంకుమార్చనలు, భజనలు మరియు ప్రత్యేక హారతులు సమర్పించి భక్తులు తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# నేటి పొదుపే రేపటి ఆర్థిక భరోసా.

## ప్రతి కుటుంబం పొదుపును అలవాటుగా మార్చుకొని ఆర్థికంగా స్థిరపడాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌లి

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17(ప్రభాత ఉదయం):**

ప్రజలు తమ ఆదాయంలో కొంత భాగాన్ని పొదుపు చేయడం ద్వారా భవిష్యత్తు అవసరాలకు ఆర్థిక భరోసా పొందవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. శనివారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు తెలంగాణ గ్రామీణ బ్యాంకు అందిస్తున్న ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల వివరాలతో రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి కుటుంబం పొదుపు అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.బ్యాంకులు అందిస్తున్న డిపాజిట్ పథకాలపై అవగాహన కలిగి ఉండి,తమ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా సరైన పథకాన్ని ఎంచుకోవాలని తెలిపారు.తెలంగాణ గ్రామీణ బ్యాంకు రూ.1 లక్ష డిపాజిట్‌పై 1,000 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో సాధారణ ఖాతాదారులకు 7.50 శాతం, సీనియర్ సిటిజన్లకు 8.00 శాతం వార్షిక వడ్డీ రేట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.అదేవిధంగా, 444 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో సాధారణ ఖాతాదారులకు 7.40 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.90 శాతం వార్షిక వడ్డీ రేట్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.ప్రజలకు ఈ ప్రత్యేక డిపాజిట్ పథకాలపై మరింత సమాచారం అందించేందుకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు కొత్త బస్టాండ్ సమీపంలో, రిజిస్ట్రేషన్ ఆఫీస్ రోడ్డులో,ఎస్వీ టిఫిన్ సెంటర్ పక్కన అందుబాటులో ఉందని తెలిపారు. ఆసక్తి గల ఖాతాదారులు మరిన్ని వివరాల కోసం 9247543618 నంబర్‌ను సంప్రదించి పథకాల వివరాలను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.డిపాజిట్ చేసే ముందు బ్యాంకు అధికారులను సంప్రదించి తాజా వడ్డీ రేట్లు, నిబంధనలను నిర్ధారించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా బ్యాంకింగ్ సేవలు,డిపాజిట్ పథకాలపై అవగాహన కల్పించేలా బ్యాంకు అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వైభవ్,అసిస్టెంట్ మేనేజర్ గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608